


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 22 అక్టోబర్ 2025









## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా దీపావళి ఆస్థానం

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో సోమవారం ఉదయం దీపావళి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ అర్చకులు, తిరుమల జీయంగార్ స్వాములు, పలువురు టిటిడి బోర్డు సభ్యులు, ఉన్నతాధి కారులు ఆగమోక్తంగా జరిగిన ఈ ఆస్థానంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా, శ్రీ మలయప్పస్వామి, శ్రీ-భూ అమ్మవార్లు, విష్వక్సేనుల వారి ఉత్సవ మూర్తులను గరుడాళ్వారు సన్నిధిలో ఉంచి ఆస్థానం నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి కర్పూర మంగళహారతులు సమర్పించి ప్రసాద నివేదనలను అర్చకస్వాములు ఆగమోక్తంగా నిర్వహించారు. నూతన పట్టు వస్త్ర సమర్పణను మూలవిరాట్టు మరియు దేవతా ఉత్సవమూర్తులకు ధరింపజేసి రూపాయి హారతి, ప్రత్యేక హారతులను నివేదించారు. దీనితో దీపావళి ఆస్థానం పూర్తి అయినది. అనంతరం తీర్థ, శఠారి మర్యాదలతో ఆలయ అధికారులను అర్చకులు ఆశీర్వదించారు.




**పుంగనూరు, మేజర్ న్యూస్:** గృహాలు కాదు..ఊర్లు నిర్మిస్తున్నాం..ప్రజలు సకల సౌకర్యాలతో జీవితాలు గడపొచ్చు.. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గృహ నిర్మాణం చేపట్టి మౌలిక వసతులు కల్పిస్తున్నామంటూ గత ప్రభుత్వం ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టింది. గత ప్రభుత్వంలో నిర్మించిన 1000 గృహాల్లో 40 శాతం మంది కూడా నివాసం ఉండటం లేదు. నివాసం ఉంటున్న వారికి ఎలాంటి సౌకర్యాలు లేక అల్లాడుతున్నారు. త్రాగునీరు, వీధిలైట్లు, రోడ్లు లాంటి కనీస వసతులు ఏర్పాటు చేయడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించింది అనడా నికి రాగన్న పల్లె జగనన్న కాలనీసజీవ సాక్ష్యం. పుంగ నూరు మున్సిపాలిటీ పరిధి లోని ఈ పల్లెలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిధుల ద్వారా 2021- 2022 లో 1000 గృహాలు నిర్మించారు. దాదాపు 80% గృహాలు పూర్తి సౌకర్యాలు లేకపోవడంతో కొంతమంది మాత్రమే నివాసాలు ఉంటున్నారు. ఇక్కడ పేరుకు మాత్రం జగనన్న కాలనీ అని బోర్డులు పెట్టి సౌకర్యాలు కల్పించడం లో మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శిం చారు. ఫలితంగా ఈ జగనన్న కాలనీలు జగనన్న గుహలుగా మారిపోయే పరిస్థితి నెలకొంది. అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారుతున్న ఈ కాలనీ పరిస్థితిపై నివాసం ఉంటున్న కొంతమంది ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



మిగతా 2లో..








## ప్రజల రక్షణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు జోహార్లు

4లో..

జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

పరీక్షల విభాగం పనితీరుపై

## వీసీ సమీక్ష

2లో..

పరీక్షా విభాగం విశ్వవిద్యాలయ విద్యా పరిపాలనకు వెన్నెముక



# పరీక్షల విభాగం పనితీరుపై విసి సమీక్ష



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వియూ పరీక్షల విభాగం పనితీరుపై విసి ఆచార్య తాత నర్సింగరావు ఆయన తన ఛాంబర్ లో పరీక్షల విభాగం ముఖ్య సిబ్బందితో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా విభాగం విశ్వవిద్యాలయ విద్యా పరిపాలనకు వెన్నెముకని, విద్యార్థుల సంతృప్తిని నిర్ధారించడంలో, ఖ్యాతిని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అలాగే ఫలితాల ప్రచురిత అంశాలను క్షుణ్ణంగా సమీక్షించారు. నిర్ణీత సమయంలో ఫలితాలు విడుదలయ్యేలా చూసుకోవడానికి, పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యాలయ సమయంలో సమయపాలన, క్రమశిక్షణ, నిజాయితీని పాటించాలని సిబ్బందిని సూచించారు. పరీక్షకు సంబంధించిన పనిలో నిర్లక్ష్యం, అలసత్వం, క్రమశిక్షణ బాధ్యతారహితంగా వ్యవహరిస్తే సహించబోమని హెచ్చరించారు. లోపాలకు సంబంధిత సిబ్బంది వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి వస్తుందని, ఎక్కడ నిర్లక్ష్యం వహించిన తీవ్ర చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం.భూపతి నాయుడు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ప్రతిష్టను కాపాడటంలో పరీక్షా విభాగం ప్రాముఖ్యతను పునరుద్ఘాటించారు. సర్టిఫికెట్ల జారీలో జాప్యాలను వెంటనే సరిదిద్దాలని ఆయన సూచించారు. పరీక్షకు సంబంధించిన అన్ని విషయాలలో ఖచ్చితత్వం, జవాబుదారీతనం, ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో పరీక్షల డీన్ ఆచార్య సురేంద్ర బాబు, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజమాణిక్యం, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, పరీక్ష విభాగం సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# సౌకర్యాలకు నోచుకోని రాగన్నపల్లె జగనన్న కాలనీ!

మొదటిపేజీ తరువాయి

ఇండ్లకు ఇరువైపులా ముళ్ళ కంపలు పెరిగిపోయి విషసర్పాలకు నిలయాలుగా మారిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. త్రాగునీరు వసతి లేకపోవడంతో ప్రజలు డబ్బులు వెచ్చించి నీళ్లను కొనుగోలు చేసి జీవనం సాగించే పరిస్థితి ఉంది. ఇంటి ముందు నీటిని నిల్వ ఉంచుకునే డ్రమ్ముల ను సైతం దొంగలు దోచుకెళ్ళి పోతుండ డంతో ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. కరెంట్ మీటర్లు, వైర్లు, గృహాలకమర్చిన విలువైన వస్తువులను దొంగలు దోచుకుంటున్నారు. గత పాల కుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచిన ఈ జగనన్న కాలనీ ప్రస్తుత పాలకుల ఆదరణకు నోచుకోకపోతుందా అన్న చిరు ఆశతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అయినా తమకు న్యాయం జరుగుతుందేమోనని ప్రజల ఆశగా ఎదురుచూస్తున్నారు. కనీసం త్రాగునీరు కల్పించ లేకుంటే ఎలా జీవించాలి అంటూ అక్కడ నివాసం ఉంటున్న వారు ప్రశ్నిస్తున్నారు. పేరుకు రాగన్న పల్లె మున్సిపాలిటీ పరిధిలో ఉన్నప్పటికీ అధికారులు ఈ ప్రాంతంలో ఉన్న మౌలిక వసతుల పై ఎలాంటి చర్య తీసుకోకపోవడం విచారకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## భాకరాపేట ఘాట్‌లో బోల్తాపడిన లారీ

**- డ్రైవర్ క్లీనర్ కు స్వల్ప గాయాలు**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** తిరుపతి మదనపల్లి జాతీయ రహదారిలో చంద్రగిరి మండలం భాకరాపేట ఘాట్ లో టమాటా లారీ బోల్తా పడింది. వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి నుంచి తిరుపతి వైపు వస్తున్న టమేటా లారీ అరువు తప్పి బాకరపేట ఘాట్ రోడ్డులో పెద్ద కనుమ వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ క్లీనర్ కు స్వల్ప గాయాలు కావడంతో వారిని 108 అంబులెన్స్ ద్వారా చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రగిరి మామండూరు ప్రాంతంలో రోడ్డు ప్రమాదం...

**- గుర్తుతెలియని మహిళ మృతి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి మండలం, మామండూరు సర్వీస్ రోడ్డు భిక్షాటన చేసుకుంటూ జీవనం గడిపే ఒక మహిళపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ప్రమాదంపై సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ తక్షణమే స్పందించారు.గాయపడిన ఆ వృద్ధురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందగా, వైద్యులు ఆ విషయాన్ని ధ్రువీకరించారు.మృతురాలి వివరాలు ఇంకా తెలియరాలేదు. ఆమె భిక్షాటన చేసుకుంటూ జీవనం గడుపుతున్నట్లు సమాచారం. చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## కరెంటు షాక్‌తో మహిళ మృతి

**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :** దొరవారిసత్రం మండల పరిధిలోని కొత్తపల్లి కొత్త హరిజనవాడలో మంగళవారం గడ్డం మల్లెమ్మ(50) అనే మహిళ కరెంటు షాక్‌తో మృతి చెందింది. వివరాల మేరకు మల్లెమ్మ కూలి నాలి చేసుకుని జీవనం గడుపుతోంది. ఈమెకు భర్త పిల్లలు ఉన్నారు. అయితే మంగళవారం కూడా ఉదయాన్నే లేచి కూలి పనులు వరి నాట్లకు వెళ్ళేందుకు సిద్ధమవుతుండగా గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వర్షం నీరు ఇంట్లోకి రావడంతొ ఇంటి తలుపు రేకుతో ఉండగా,తలుపు తీస్తూ ఉండగా ఇంటి కరెంటు సిల్క్ వైరు ఉండడంతో తలుపు మొత్తం కరెంటు ఉండడం గమనించని మల్లెమ్మ తలుపు పట్టుకోవడంతో కరెంట్ షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కరెంటు శాఖ అధికారులు ఎస్ఐ అజయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

# సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**ఫిర్యాదుల కోసం 9849907885 ఏర్పాటు.. కమిషనర్ పి.నరసింహ ప్రసాద్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. మంగళవారం నగర పాలక కార్యాలయంలో ఆయన మాట్లాడు తూ మరో రెండు మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో నగర పాలక పరిధిలో ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను ప్రభుత్వం చేయాలని, నీవా నదిలో నీటి మట్టాన్ని అంచనా వేస్తూ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం అందుబాటులో ఉండాలని, అత్యవసర సమయంలో వేగంగా స్పందించి ప్రజలకు అందుబాటులోకి రావాలన్నారు. నగరంలో ఎక్కడా వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ఫిర్యాదుల కోసం నగర పాలక కార్యాలయంలో 9849907885 నెంబరు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు.

**శ్రీకాళహస్తి పట్టణంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది..**

# ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**- శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్ భవాని ప్రసాద్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పురపాలక సంఘం ప్రజలకు శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్ ముఖ్యమైన సలహాలు సూచనలు పాటించాలని కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలొ ఇటీవల కురిసిన భారీ వర్గాలు కారణంగా అంటు వ్యాధులు ప్రజలే అవకాశం యున్నందున ఈ క్రింది తెలిసిన జాగర్తలు పాటించ వలసిందిగా మునిసిపల్ కమిషనర్ సి భవానీ ప్రసాద్ కోరారు. భారీ వర్షాలు కారణముగా చెరువులు, కుంటలు నిండు కుండలను తలపిస్తున్నాయని, రానున్న మూడు రోజులు భారీ వర్ణములు కురిసే అవకాశము ఉన్నందున, జోతట్టు ప్రాంతములో ప్రజలను అప్రమత్తం చేయవలెయునని, తక్షణ పరుపాయములు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్రాగు నీరును మంచినీటిని కాచి చల్లార్చి తాగాలి, పరిసరాలు నీటి, చెత్తా చెదారం విల్వాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి, త్రాగు నీటి సమస్య వున్న సంబంధిత నదినాలయం అమినిటీ కార్యదర్శి, పారిశుధ్య ననుస్య వున్నా శానిటేషన్ కార్యదర్శిని సంప్రదించ వలసినదిగా తెలియజేశారు. వర్షం కారణంగా గాలిలో తేమ ఎక్కువగా ఉంచడం చేత అంటు వ్యాధులు త్వరగా వచ్చే అవకాశము ఉన్నందున ప్రజలకు ఎటువంటు ఆరోగ్య సమస్యలు తలెత్తిన యెరబ మీ వార్డు సచివాలయం మెడికల్ ఆఫీసర్, వార్డు ఎ. యస్.యం. ఆశ వర్కర్లను సంప్రదించి తగు సూచనలు, సహాయం పొందగలరు. వర్షం వస్తున్నప్పుడు అత్యవసరమైతే బయటికి రాణాలని, ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. వార్డులలో ఎక్కడైనా నీటి నిల్వలు ఉన్న వెంటనే సంబంధిత వార్డు శానిటేషన్ వారికి తెలియజేసిన వెంటనే శానిటేషన్ సిబ్బంది. ద్వార నీటి నిల్వలను తొలగించి, దోమలు ఉత్పత్తి అవ్వకుండా చేయడం జరుగునని తెలియజేశారు. శిధిలావస్థలో వున్న భవనంలను గుర్తించి ప్లానింగ్ కార్యదర్శికి వారికి సమాచారం తెలియజేయాలని కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలో ఏ సమస్యలు ఉన్న శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్, సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## పోలీసు అమర వీరులు త్యాగాలు చిరస్మరణీయం

**- కాంగ్రెస్ నేత తలపా దామోదరం రెడ్డి**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** పోలీసు లో అమరవీరుల త్యాగాలు మరువలేనివని శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ నేత తలపా దామోదరం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారక్షణలో భాగంగా ఎందరో పోలీస్ వీరులు వారి ప్రాణాలను సైతం లెక్కచేయక ప్రజారక్షణే పరమావధిగా ప్రాణాలను త్యాగం చేసిన వారిని స్మరించుకుంటూ, నేడు సమాజంలో ప్రజలు భద్రతతో కూడిన జీవన విధానాన్ని కొనసాగించడానికి అదేవిధంగా ప్రజా రక్షణ కొరకు పోలీసులు చేస్తున్నటువంటి సేవలు అజరామరం అని వారి త్యాగాలకు వెలకట్టలేమని పోలీస్ వ్యవస్థ లేని సమాజాన్ని ఊహించలేమని తెలిపారు.

## పోలీసు అమరవీరులకు ఘన నివాళి

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాళ్ళబూదుగూరు గ్రామంలో మంగళవారం "పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం 2025"ను ఘనంగా నిర్వహించారు. సబ్ ఇన్‌స్పెక్టర్ ఐ. నరేష్ ఆధ్వర్యంలో, పి ఎస్ ఐ తేజేశ్విని సమన్వయంతో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. అమరవీరుల స్మారక దీపం వెలిగించి, ర్యాలీ నిర్వహిస్తూ "దేశ సేవలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులు చిరంజీవులు" అంటూ నినాదాలు చేశారు. ప్రజల భద్రత కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగం స్ఫూర్తి దాయకమని సబ్ ఇన్‌స్పెక్టర్ నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చట్టపరమైన అవగాహన, రోడ్డు భద్రత, మహిళల రక్షణ, సైబర్ సెక్యూరిటీ పై సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు, రాళ్ళబూదుగూరు స్టేషన్ సిబ్బంది, హోం గార్డులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## క్రీడలతో మానసిక ఉల్లాసం సాధ్యం

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** క్రీడలతో మానసిక ఉండా ల్సిన సాధ్యమని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. మదనపల్లి యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఇటీవల తమిళనాడు రాష్ట్రం ఊటీలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో వివిధ పథకాల సాధించిన కరాటే విద్యార్థులు మంగళవారం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను అభినందించి.. అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బాస్కెట్ బాల్ ఫెడరేషన్ అధ్యక్షుడు, నేషనల్ ట్రేజరర్ చెంగల్రాయ నాయుడు, అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.మణి సాయి, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలకు ఆర్థిక చేయూత

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని బాలిరెడ్డిపాళెం గ్రామం లోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతా రామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి,హైమావతమ్మ దంపతుల ఆర్థిక సౌజ న్యంతో నాలుగు పేద కుటుంబాలకు 55వేల రూపాయలను మాజీ సొసైటీ చైర్మన్,ఆలయ ధర్మకర్త కొడవలూరు దామోదర్ రెడ్డి ఆన్ లైన్ ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దామోదరరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతమే కా కుండా చెన్నైకి చెందిన సుమతమ్మ, పల్నాడు జిల్లాకు చెందిన అగ్నిహోత్రం సువర్ణ లక్ష్మి,కృష్ణా జిల్లాకు చెందిన వినుకొండ విజయ రామాచార్యులు,నెల్లూరు జిల్లాకు చెందిన ఉదయగిరి గోపి కృష్ణలకు 55వేల రూపాయలను దాతల ద్వారా ఈరోజు అందజేయడం చాలా సంతోషమ న్నారు. ఈ సందర్భం గా సంస్థ ప్రతినిధులను, దాతలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో శ్రీరామసేన అధ్యక్ష, కార్యదర్శులు కొడవలూరు హరీష్ రెడ్డి,పోలిపాటి శివకుమార్, వంశీ, వినయ్, సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు తదితరులు పాల్గొన్నారు.




## సుందర్ రాజ్ మృతదేహానికి నివాళులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం గోపిశెట్టిపల్లి పంచాయతీ ఈదువారిపల్లి దళితవాడకి చెందిన సుందర్ రాజ్ మృతదేహానికి ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టం, జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న, పూలమాలవేసి నివాళులర్పించారు. ఇతని మృతి పట్ల పార్టీకి తీరంలోని తెలిపారు. వీరి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మాదాసి వెంకటేష్, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి అన్నామలై జనసేన పార్టీ నాయకులు వీరప్ప, గ్రామస్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యేకి పలువురు దీపావళి శుభాకాంక్షలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యేకు పలువురు దీపావళి పండుగను పురస్కరించుకొని పలువురు అధికారులు, నాయకులు ఎమ్మెల్యేను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాణిపాకం ఆలయ చైర్మన్ మణి నాయుడు ఎమ్మెల్యేను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పలమ నేరు డి.ఎస్.పి డేగల ప్రభాకర్, సిఐలు మురళీమోహన్, ప్రసాద్, పరశురాముడు, ఎస్సై లోకేష్ రెడ్డి తదితరులు పుష్పగుచ్చాలను అందించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# నగర పాలక సంస్థ లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**- ఎక్కడా నీరు నిలవకుండా చర్యలు చేపడుతున్నాం**
**- సాయం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 0877 222356776, 9000822909**
**- అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి**
**- కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్ప పీడనంతో నగరంలో కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. నగరంలో వర్షాలు కురుస్తుండడంతో నగరంలోని పలు ప్రాంతాలను మంగళవారం ఉదయం కమిషనర్ పరిశీలించారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించి, ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అల్ప పీడనంతో నగరంలో కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. నగరంలో కేశవాయన గుంట, పూర్ హెూమ్ వద్ద వర్షపు నీరు రోడ్లపై వచ్చినట్లు తెలియడంతో పరిశీలించి పరిష్కరించామని తెలిపారు. డ్రైనేజి కాలువల ద్వారా నీరు వస్తున్న ప్రాంతాలను తమ సిబ్బంది పరిశీలించి పరిష్కరిస్తున్నారని తెలిపారు. మ్యాన్ హెూల్స్ ఓపెన్ చేసి నీరు సజావుగా వెళ్లేలా చేస్తున్నామని, ప్రజలు ఇటువంటి ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాతబడిన భవనాల్లో ఎవ్వరూ ఉండకుండా, పునరావాస కేంద్రాలకు, లేదా బంధువుల ఇండ్లకు వెళ్లాలని తెలిపారు. చెట్లు పడిపోయే అవకాశం ఉన్నా, డ్రైనేజీ కాలువలు పొంగినా, ఇతర సాయం కొరకు కంట్రోల్ సెంటర్ ను సంప్రదించాలని తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్లు 0877 222356776, 9000822909 లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, స్మార్ట్ సిటీ ఈ ఈ రవి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు రమణ, ప్రసాద్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు ఉన్నారు.

## మామిడి రైతుల మాట నిలబెట్టుకున్న చంద్రబాబు

**కుప్పం, మేజర్‌న్యూస్:** మామిడి రైతుల విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారు. సీజన్ ప్రారంభంలో ఇచ్చిన మాట ప్రకారం కిలోకు రూ.4 చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేశారు.తోతపురి మామిడి రైతులకు కే జీ కి రూ.4 ప్రభుత్వం ఇప్పటికే రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని ఉద్యానశాఖ అధికారి డింపు ప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో రైతులు మామిడి కాయలు మండీలకు తోలి రాయించి ఇంకా ఎవరికైనా డబ్బులు జమ అవ్వకుండా ఉన్నట్లయితే 22.10.2025 నుండి 28.10.2025 వరకు వారి అర్జీలతో పాటు మండీ కి తోలిన కాటా బిల్లు జెరాక్స్, ఆధార్, ల్యాండ్ పాస్బుక్, బ్యాంకు పాస్బుక్ తీసుకొని కుప్పం వ్యవసాయ కార్యాలయం నందు మరియు శాంతీపురం మండల ఉద్యాన అధికారులకు అందజేయాలని ఉద్యానశాఖ అధికారి డింపు ప్రియ తెలిపారు.



## సెల్యూట్... సిఐ రుషి కేశవ



**పుంగనూరు, మేజర్ న్యూస్:** సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరుడు సి .ఐ రుషికేశవ అలియాస్ శివమణి విధి నిర్వహణ, క్రమశిక్షణ, నిజాయితీతో లక్షలాది మంది అభిమానులు సంపాదించుకున్న ఈయన 2003లో ప్రొవిజినరీ ఎస్సైగా బాధ్యతలు చేపట్టి ఎస్సై ,సీఐగా పలమనేరు, తంబళ్లపల్లి, పెద్దపంజాణి, పుంగనూరు పిటిఎం, గంగవరం, ములకలచెరువు, మదనపల్లిలో పనిచేశారు. 2022 జూలై 8వ తేదీన మృతి చెందారు. పోలీస్ అమరవీరుల సంమస్మరణ దినోత్సవ సందర్భంగా ఆయన ప్రజలకు చేసిన సేవలను పట్టణంలోని పలువురు స్మరించుకున్నారు.

## ఈ నెల 24న విద్యానగర్ లో మెగా రక్తదాన శిబిరం



**కోట,మేజర్ న్యూస్:** ఎం.వి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోట మండలం చెందోడు పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ సమీపంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడిందని,ఈ శిబిరం శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. దివంగత ముప్పవరపు వెంకటేశ్వరరావు, ముప్పవరపు ఆదిలక్ష్మి జ్ఞాపకార్థంగా వెంకటేశ్వరరావు 18వ వర్ధంతి సందర్భంగా నిర్వహించబడుతోందన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తహసిల్దార్ పెళ్లూరు గోపీనాథ్ రెడ్డి**

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ పెళ్లూరు గోపీనాథ్ రెడ్డి తెలియజేశారు. భారీ వర్షాల కారణంగా మండలంలోని కాళంగి నది తోపాటు వివిధ కాలవలు ఉదృతంగా ప్రవహిస్తున్న కారణంగా అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్ళకూడదు అన్నారు. రెవెన్యూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, అత్యవసర సమయాల్లో వారిని అప్రమత్తం చేయాలని సూచించారు. మండల ప్రజలు అత్యవసర సమయాల్లో వారి సహాయం కోసం ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ 08623-244122,9849904074 నంబర్లకు ఫోన్ చేసి సమస్యలను తెలియజేయాలని కోరారు.

## సమ్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి

**-ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్**

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ సూచించారు. మంగళవారం ఉదయం తన ఇంటి వద్ద పలు సమస్యలపై వచ్చిన ప్రజలకు తగిన పరిష్కారం చూపాలని అధికారులకు తెలిపారు. దీనికతోడు బంగాళాఖాతంలో అలప్ప పీడన ప్రభావంతో ఏర్పడిన పరిస్థితులను సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## స్వర్ణముఖి నది, మామిడి కాలువలను పరిశీలించిన తహసిల్దార్ ఎం రాజేంద్ర

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** నాయుడుపేటలో భారీ వర్షాలు కురుస్తుండడంతో మంగళవారం ముందస్తు చర్యలలో భాగంగా స్వర్ణముఖి నది,మామిడి కాలువలను తహసిల్దార్ రాజేంద్ర పరిశీలించారు.నాయుడుపేట మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ,ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు.



## తెలంగాణ సీఎంతో దీపావళి పండుగ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి దంపతులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, సతీమణి బొజ్జల రిషిత రెడ్డి దీపావళి పండగ సంబరాల్లో పాల్గొన్నారు. శ్రీకాళహస్తి నియోజక వర్గం అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి కీర్తిశేషులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుటుంబంతో రేవంత్ రెడ్డి కుటుంబానికి విడదీయరాని అనుబంధం ఉందని తెలిపారు.



# ప్రజల భద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టి సమాజాన్ని కాపాడుతున్న పోలీసులు

**మరణించిన పోలీసుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది**

**జిల్లాలో ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం**

**పోలీసుల నిరంతర సేవలకు కృతజ్ఞతలు**

**జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి, ప్రజల భద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టి, అత్యవసర పరిస్థితులు రాకుండా సమాజాన్ని కాపాడుతున్న పోలీసు సిబ్బంది సేవలను స్మరించడం ప్రతి పౌరుడి బాధ్యతని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక పోలీసు పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి హాజరై, పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. కలెక్టర్ మాట్లా డుతూ



అత్యవసర పరిస్థితులు లేకుండా సమాజాన్ని కాపాడు తూ, ప్రజల భద్రతకోసం నిరంతరం కృషి చేస్తున్న పోలీసు సిబ్బందిని స్మరించుకోవడం మనందరి బాధ్యతని, పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు సమాజాన్ని కాపాడటంలో ముందుంటూ, తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్నారని, ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా గత ఏడాదిలో 191మంది పోలీసుసిబ్బంది దేశ సేవలో ప్రాణత్యాగం చేశారని, అందులో మన రాష్ట్రానికి చెందిన ఐదుగురు పోలీసులున్నారన్నారు. జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మాట్లా డుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకునే పోలీసు అమర వీరుల స్మారక దినోత్సవం మన దేశానికి గర్వకారణమైన రోజని. ఈరోజు దేశవ్యాప్తంగా పోలీసు సిబ్బంది తమ కర్తవ్య నిష్ఠను, త్యాగాన్ని స్మరించుకుంటూ, ప్రజల భద్రతకోసం ప్రాణాలర్పించిన అమరవీరుల జ్ఞాపకాలను గౌరవంగా తలచుకుంటామన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం వివిధ విధాలుగా శాంతి భద్రతల పరిరక్షణలో, దేశ సరిహద్దుల భద్రతలో, అంతర్రాష్ట్ర నేరాల నిర్మూలనలో, టెర్రరిజం, నక్సలిజం వంటి అంతర్గత ముప్పులను ఎదుర్కొనడంలో అనేక మంది భద్రతా దళాలు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబసభ్యులతో మాట్లాడి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారిత్యాగాలను గుర్తు చేసుకుంటూ, అమర వీరుల కుటుంబ సభ్యులను సన్మానించి మొమెంటోలు అందజేసి అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుడ చైర్మన్



దివాకర్ రెడ్డి, టిటిడి మెంబెర్ భాను ప్రకాశ్ రెడ్డి, యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, అమవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీలలో చిరుత సంచారం

**విద్యార్థులు ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి**

**రాత్రి 7 నుంచి ఉదయం 7 వరకు వర్సిటీల్లో సంచరించవద్దు**

**చిరుత కోసం బోన్లు ఏర్పాటుకు వెటర్నరీ అధికారులు వినతి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత కొంతకాలంగా ఎస్వి వేదిక్, ఎస్వీయూ, ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీలలో ఆహారం కోసం సంచరిస్తూ విద్యార్థులకు ఉద్యోగుల కంటపడడంతో భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీలోని గెస్ట్ హౌస్ సమీపంలో కుక్కను చిరుత చంపడాన్ని సిబ్బంది గుర్తించారు. ఇటీవల ఎస్వి వేదిక్ యూనివర్సిటీలో కూడా చిరుత సంచారంపై




నిఘా కెమెరాలకు కంటబడింది. దీంతో విద్యార్థులు ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. చిరుత సంచారంపై అధికారులు సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. రాత్రి 7నుంచి వేదిక్, వెటర్నరీ, ఎస్వియు పరిధి ప్రాంతాలలో విద్యార్థులు ఉద్యోగులు సంచరించవద్దని అధికారులు సూచించారు. రాత్రి సమయాలలో రాకపోకలను పూర్తిగా నిలిపివేయాలన్నారు. యూనివర్సిటీల పరిధిలో చిరుత సంచారంపై అన్ని యూనివర్సిటీల అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టి శాశ్వతపరిష్కారం చూపాలని పలు విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి. **బోన్లు ఏర్పాటుకు వెటర్నరీ అధికారులు వినతి...** ఎస్వి వెటర్నరీ వైద్య కళాశాల ప్రాంతంలో చిరుత సంచారంపై బోన్లు ఏర్పాటుకై వెటర్నరీ అధికారులు ఫారెస్ట్ అధికారులకు వినతి అందజేశారు. ఈ మేరకు మంగళవారం వెటర్నరీ డీఎస్సీ డాక్టర్ వైకుంఠరావు, ఏడి డాక్టర్ జగపతిరామయ్య వార్డెన్ డాక్టర్ రాంబాబు నాయక్, జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్‌కు వినతి అందజేసి యూనివర్సిటీలో 3 బోన్లు ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిఎఫ్ఓ తమ సిబ్బందితో కలిసి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గత పది రోజులుగా వెటర్నరీలో ఎక్కడ బడితే అక్కడ పులి సంచరిస్తూ ఉందని, వెంటనే దాన్ని పట్టుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# పోలీసు అమర వీరుల త్యాగాలకు జోహార్లు

**గూడూరు, మేజర్‌న్యూస్:** పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని డిఎస్పి గీతాకుమారి పేర్కొన్నారు. మంగళవారం పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు. విధినిర్వహణలో అశువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ దేశ వ్యాప్తంగా ఏటా అక్టోబరు 21వ తేదీని పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నాం. లడఖ్ సరిహద్దులో 20మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల బృందం విధులు నిర్వహిస్తుండగా అక్టోబర్ 21న చైనా సైన్యం దాడిలో పది మంది భారత సైనికులు వీరమరణం పొందారు. వారి సస్మరణలో ఏటా అక్టోబర్ 21న 'పోలీస్ అమరవీరుల దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. సమాజంలో పోలీసుల బాధ్యత గొప్పదని వారి విధి



నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడానికి, అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాలకు మేమున్నామనే భరోసానివ్వడం ఈ సంస్మరణ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. గతంలో పోలీసులు అంటే సామాన్య ప్రజానీకంలో ఒక విధమైన వ్యతిరేక భావన ఉండేదని రాష్ట్రంలో 'ఫ్రెండ్లీ పోలీసింగ్'ను నిర్వహణతో మారుతున్నట్లు తెలిపారు. పోలీసులపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత కనుమరుగైంది ఎనిమిదేండ్లుగా రాష్ట్రంలో పోలీసులు అధికారులు స్నేహపూర్వకంగా మెదలడమేకాకుండా ప్రజలకు అండగా నిలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'షీ' టీమ్స్ ఫలితంగా మహిళలపై అరాచకాలు, అఘాయిత్యాలు కనుమరుగయ్యాయి.

# చిరుజల్లుల్లో తిరుమల వేంకన్న దర్శనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో మంగళవారం అల్పపీడనం ఏర్పడుతుందని ఏపీ ఎస్డిఎంఏ తెలిపింది. ఇది రాగల 48 గంటల్లో ఆది వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కడప, చిత్తూరు, తిరుపతిలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది ఇది ఇలా ఉండగా తిరుమలలో మంగళవారం ఉదయం వాతావరణం ఒక్కసారిగా మారింది. చిరుజల్లులు కురవడంతో కొండపై ఆహ్లాదకర దృశ్యాలు కనిపిస్తున్నాయి. తిరుమలగిరుల ప్రకృతి సౌందర్యం అందర్నీ ఆకట్టుకుంటోంది. కొండల మధ్య తెల్లటి మేఘాలు శ్రీవారి భక్తులను కనువిందు చేస్తున్నాయి. కొందరు భక్తులు చినుకుల్లో తడుస్తూనే దర్శనానికి వెళ్లారు. తిరుపతి జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇది వరకే హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈక్రమంలో తూర్పు మండలాలైన నాగలాపురం, పిచ్చాటూరు, చిల్లకూరు తదితర ప్రాంతాల్లో ఉదయం 6 గంటల నుంచి నిరంతరంగా వర్షం కురుస్తోంది. వరి పంటలో కలుపు తీయడానికి ఈ వర్షం ఉపయోగపడుతుందని రైతులు అంటున్నారు.

# ఈశాన్య రుతుపవనాల ప్రభావంపై కలెక్టర్ సమీక్ష

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈశాన్య రుతుపవనాల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని, తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భారీ వర్షాలు, వరదల, ఇతర ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడే నష్టాలను తగ్గించడానికి ఏర్పాట్లు, జాగ్రత్తలు తీసుకోవడం విషయంపై సమగ్ర దిశానిర్దేశాలు జారీ చేశారు. అన్ని శాఖాధికారులు అప్రమత్తంగా ఉండి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ప్రతి శాఖకు వేర్వేరు బాధ్యతలు విధించబడి, ముందస్తు సూచనలు, అప్రమత్తత చర్యలు చేపట్టాలని సూచించారు. తిరుపతి మున్సిపల్ కమీషనర్లు లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించి, వరద నీరు పంపించే వ్యవస్థలు సక్రమంగా పనిచేయించేలా చూడాలని, అవసరమైనయెడల సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రాథమిక చికిత్స, ఔషధాలు సరఫరా వంటి అంశాల లో ఆరోగ్యశాఖకు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, పశుసంరక్షణ విభాగం పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు ప్రణాళిక లు



రగా పొందించాలని, వ్యవసాయం, ఉద్యాన శాఖ రైతులకు వరద ప్రభావాలను తగ్గించుకునే మార్గాలు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైనచోట రిలీఫ్ సెంటర్లకు ప్రజలను తరలించుటకు అన్నీ ఏర్పాట్లుచేయాలన్నారు. రోడ్లు, విద్యుత్, తాగునీటి, ఆరోగ్య అగ్నిమాపక శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్(ఫోన్ నెం. 0877-2236007) ప్రారంభించబడింది. అదేవిధంగా ప్రతి రెవెన్యూ డివిజన్ మండల స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అందరూ ఆర్డీవోలు తహసీల్దార్లు తమ పరిధిలోని శాఖలతో సమీక్షా సమావేశాలు నిర్వహించి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాప్రజాలందరూ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

# భూసేకరణ, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూసంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు, చెన్నై నేషనల్‌హైవే పీడీలు, తిరుపతి,, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి సంబంధిత తహసీల్దార్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై రేణిగుంట, పూడి, గూడూరు, రేణిగుంట, పాకాల, తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టు పనులకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలన్నారు. ఆరులైన్ల రహదారులనిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై రహదారుల



పనులు పూర్తిచేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్‌హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యతతో పనులు పూర్తికావాలన్నారు. తిరుపతి రేణిగుంట బైపాస్ సంబంధించిన పెండింగ్ భూ సమస్యలను పరిష్కారానికి సత్వర చర్యలుతీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్‌భరత్ రెడ్డి, డెప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు జోహార్లు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

**చిత్తూరు కలెక్టరేట్ / క్రైం, మేజర్‌న్యూస్:** దేశ సరిహద్దులు దేశ ప్రజల ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ పాత్ర



ప్రధానమైనదని, దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన వారిని గుర్తుంచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక తెలిపారు. మంగళవారం చిత్తూరు వన్ టౌన్ సమీపన ఉన్న పోలీసు గ్రౌండ్ నందు నిర్వహించిన అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి అరుణ సారిక, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి తుషార్ డూడి, నగర మేయర్ ఆముద, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, చూడ చైర్మన్ కటారి హేమలత, ప్రముఖులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి అక్టోబర్ 21న పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, దేశ సరిహద్దులు, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ సిబ్బందికి జోహార్లు తెలియజేసారు. దేశ రక్షణకు తమ బిడ్డలను పంపుతున్న తల్లిదండ్రులకు హృదయపూర్వక నమస్కారం తెలిపారు. పోలీస్ సిబ్బంది కఠినమైన పరిస్థితులలో తమ విధులను నిర్వహిస్తున్నారని, పోలీస్‌లుగా మహిళలు రాణించడం విశేషమైన అంశమన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించిన అనంతరం ఇప్పటి వరకు దాదాపు 35 వేల మంది పోలీస్ సిబ్బంది దేశ రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణత్యాగం చేశా రని, గత సంవత్సరం సెప్టెంబర్ నుండి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 191మంది ప్రాణ త్యాగం చేశారన్నారు. దేశ రక్షణలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పించడం తోపాటు వారి కుటుంబాలకు నిరంతరం సహాయ సహకారాలు అందించాల్సి ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఆపదలు లెక్కచేయకుండా ప్రజాసేవలో ముందుంటారన్నారు. వారి త్యాగాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం. ఎస్పి మాట్లా డుతూ 1959 అక్టోబర్ 21న దేశ సరిహద్దులో ఎత్తైన ప్రదేశాల్లో పహారా కాస్తూ వీరమరణం పొందిన 10మంది సైనికుల ప్రాణ త్యాగాలకు ప్రతీకగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుం టున్నారని, అప్పటి నుండి ప్రతి సంవత్సరం అమరవీరుల సంస్మరణ దినోత్సవం దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటున్నామన్నారు. దేశ రక్షణలో అసువులు బాసిన వీరుల వీరోచిత పోరాటం అందరికీ స్ఫూర్తి దాయకమని, పోలీస్‌ల గుండెల్లో ధైర్య సాహసాలు నింపుతున్నాయన్నారు. అనంతరం భద్రతా దళాల గౌరవ వందనం స్వీకరించిన అతిథులు, పోలీస్ అమరవీరులకు నివాళులర్పించిన జిల్లా జడ్జి, జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితరులు పాల్గొన్నారు, అనంతరం అతిథులచే విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ కుటుంబాల సభ్యులకు ప్రశంసా పత్రాలు, చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎస్సార్ రాజశేఖర్ రాజు, సంబద్ధత డీఎస్పీలు పాల్గొన్నారు.

# పెద్దమిట్టకండ్రిగ పాఠశాలకు తాళాలు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** పెద్ద మిట్టకండ్రిగ మండల పరిషత్ ఫౌండేషనల్ స్కూల్ ను బేసిక్ ప్రైమరీ స్కూల్‌గా మార్చాలని కోరుతూ గ్రామస్తులు మంగళవారం పాఠశాలకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. అధికారులు ఇటీవల పాఠశాల రీస్ట్రక్చర్ లో భాగంగా పెద్దమిట్టకండ్రిగ ప్రాథమిక పాఠశాలలో మూడు, నాలుగు, ఐదు తరగతులను చిన్న మిట్టకండ్రిగ మోడల్ ప్రైమరీ స్కూల్‌లో విలీనం చేశారు. దీంతో తమ పిల్లలు దూరంగా ఉన్న చిన్న మిట్టకండ్రిగ పాఠశాలకు వెళ్లడం చాలా కష్టంగా ఉందంటూ విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి శ్రీకాళహస్తి ఎంపీడీవో కార్యాలయం చేరుకొని మౌనదీక్ష చేశారు. ఎంపీడీవో పెంచల శ్యామ్, ఎంఈఓ బాలయ్యలకు వినతి పత్రం అందజేశారు. అధికారులు స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దేవారెడ్డి, మనోహర్, బాబుజి, అంజి, సుబ్రహ్మణ్యం, మురుగ, రోసిరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఔషధ మొక్కలపై పీజీ కోర్సులు

## ఎస్వీయూ అధికారులతో సీఈఓ చంద్రశేఖర్ భేటీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ఔషధ మొక్కల పెంపు, హెర్బల్



చికిత్సలపై ఉపాధి కోర్సులను ప్రవేశపెట్టేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు వచ్చే విద్యా సంవత్సరంలోపు రెండేళ్ల పీజీ కోర్సు, ఏడాది పీజీ డిప్లమో కోర్సుల ప్రారంభం దిశగా కసరత్తు మొదలైంది. ఈ మేరకు మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆవుల చంద్రశేఖర్ యూనివర్సిటీని సందర్శించారు. నూతన వీసీ ప్రొఫెసర్ తాతా నరసింహారావుతో పాటు అధికారులను కలిసి సమీక్షా సమావేశం నిర్వహించన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే కోర్సుల ప్రారంభానికి వర్సిటీ అధికారులు చొరవ చూపాలని సూచించారు. ఇందుకు సంబంధించిన రెండేళ్ల పీజీ కోర్సు, ఏడాది పీజీ డిప్లమా కోర్సులకు అవసరమైన సిలబస్ విషయం కూలంకషంగా చర్చించారు. ఎస్వీయూ ప్రాంగణంలో ఔషధ మొక్కల నర్సరీని పెంచడానికి రూ.6.50 లక్షల నిధులను విడుదల చేసినట్లు బోర్డు సీఈఓ ఆవుల చంద్రశేఖర్ ప్రకటించారు. హెర్బల్ గార్డెన్ ఏర్పాటుకోసం తగిన ప్రతిపాదనలను పంపితే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు వర్సిటీ అధికారులు తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ భూపతినాయుడు, బోటనీ విభాగం ప్రొఫెసర్లు ప్రొఫెసర్ టీ విజయ, ప్రొఫెసర్ కామాక్షి, అధికారులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

**తడ, మేజర్‌న్యూస్:** మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమంతంగా ఉండాలని తడ మండల తహసిల్దార్ శరత్‌బాబు మండల ప్రజలకు తెలియ జేశారు.



గ్రామాలలో ఏదైనా సమస్య ఎదురైతే రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని అత్యవసర సమస్యలకు మండలంలో 81064 84322 ఫోన్ నెంబర్‌తో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ అధికారులు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటారని తెలియజేశారు. మండలంలో మంగళవారం 73.6 శాతం వర్షపాతం నమోదయిందని 25వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వర్షాలు అధికమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపడుతున్నామని తడ తహసిల్దార్ శరత్ బాబు తెలియజేశారు.

# ముత్యాలమ్మ గుడిలో దీపావళి నోములు

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, కేంద్రంలోని ఎంబిటిరోడ్డు ప్రక్కన, రాజా వీధి నందు వెలసియున్న, శ్రీ ముత్యాలమ్మ తల్లి, ఆలయంలో దీపావళి పండగ సందర్భంగా మహిళలు భారీ స్థాయిలో నోములు నోచుకొనుటకు ఆలయమునకు చేరుకోవటంతో రద్దీ పెరిగినది. వర్షము కారణంగా ఆలయము లోపల, ఆలయము బయట మహిళలకు, భక్తులకు, ఇబ్బంది లేకుండా ఆలయ కమిటీ సభ్యులతో పాటు మరియు మాజీ జడ్పీ చైర్మన్ ఎంబి కుమార్ రాజా, ఎం బి హిమకర రాజా, ఎంబి దిలీప్ బంగారుపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్, ఉమాదేవి, మాజీ సర్పంచ్ ఎంబి కృష్ణమూర్తి, బంగారుపాలెం వైస్ సర్పంచ్ కామరాజు, భక్తులకు, మహిళలకు తగిన ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలోఎంపీటీసీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు, భారీ స్థాయిలో పాల్గొని విజయవంతం చేశారు,




# గంగమ్మ తల్లి ఆలయంలో పలు ఆలయాల నిర్మాణానికి భూమి పూజ

**ఎర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** చిన్నగొట్టిగల్లు మండలంలోని కట్టమీద గంగమ్మ తల్లి ఆలయంలో 18 అమ్మవారి శక్తి పీఠాలు, శ్రీ వినాయక స్వామి, శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నవగ్రహాలు ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఈ నెల 26 న శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త సామకోటి సహదేవరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆదివారం వేకువ జామున 3:30కు అమ్మవారికి అభిషేకం, ఉదయం 4:30 నుండి 6:00 గంటల శుభ లగ్నం నందు గణపతి, శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, 18 శక్తి పీఠాలు, నవగ్రహాలు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కావున చినిగేపల్లె, మారసాని వారి పల్లె, కురవపల్లె, హరిజనవాడకు చెందిన అమ్మ వారి భక్తులు పాల్గొనాలని కోరారు. అమ్మవారి ఆలయంలో జరిగే ఈ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు నవధాన్యాలు, నవరత్నాలు, బంగారు, వెండి నాణ్యాలు మీకు తోచినంత తీసుకుని వచ్చి పూజలో పాల్గొనవచ్చున్నారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో భూమి పూజలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

# తడలో భారీ వర్షం... జలమయమైన లోతట్టు ప్రాంతాలు

## జాతీయ రహదారి క్రింద ఉన్న అండర్ బ్రిడ్జిలో నిలిచిన నీరు

## ఇబ్బందులకు గురవుతున్న పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు

**తడ, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మంగళవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తుంది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి పట్టణంలో కొన్నిచోట్ల నీరు నిలుచుకోవడంతో పాదాచారులకు ద్విచక్ర వాహనదారులకు రాకపోకలు ఇబ్బందులకు గురయ్యారు తడ జాతీయ రహదారి కింద వంతెన వద్ద నీరు నిల్వ చేరడంతో గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహదారులు నీటిలో రాకపోకలు సాగించలేక అవస్థలు పడుతున్నారు ఎక్కడ గుంట ఉందో తెలియక ద్విచక్ర వాహనదారులు పాదాచారులు అదుపుతప్పి పడిపోతున్నారు. ఈ గుంతలను జాతీయ రహదారి నిర్వహణ సంస్థ అధికారులు స్పందించి గుంతలు పూడ్చి నీరు నిలవ లేకుండా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో అమావాస్య పూజలు



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో అమావాస్య పూజలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకుని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జగదీష్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్వి, అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## గురుకులంలో పిల్లలతో దీపావళి పర్వదినం

**గూడూరు, మేజర్‌న్యూస్:** శ్రీ కృష్ణ సేవా సంస్థ ఆద్వర్యంలో గిరిజన గురుకుల పాఠశాల( మినీ గురుకులం ) నందు దీపావళి పండుగను పిల్లలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల చేత టపాకాయలు కాల్చి సంతోషంగా ఉండాలని తెలుపుతూ పిల్లలకు మయూరి శ్యామ్ యాదవ్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధ్బంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ఇప్పటినుంచే మీరు అందరూ ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి వచ్చినప్పుడే మీకు సమాజంలో గౌరవం లభిస్తుందని మీకు లభించే గౌరవం ద్వారానే మీ తల్లిదండ్రులకు కూడా సమాజంలో గౌరవం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునులు అంకమ్మ, చంద్ర, విద్యార్థునులు పాల్గొన్నారు.



## శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో కేదారేశ్వరి వ్రతం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలసిన శ్రీశ్రీశ్రీ శిష్ట సౌందర్యవల్లి సదాశివ ఆలయం నందు సోమవారం అమ్మవారు అయినటువంటి సౌందర్యవల్లి అమ్మవారికి కేదారేశ్వరి వ్రతమును అభిషేకం మరియు కలశ స్థాపన వేదమంత్రాలు మధ్య అమ్మవారికి విశేషమైనటువంటి పూజా కార్యక్రమం అదేవిధంగా అలంకారము అంగరంగ వైభవంగా జరిగినది చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామస్తులు పాల్గొని కేదారేశ్వరి వ్రతంలో పాల్గొని కుటుంబ సభ్యులతో వ్రతమును జయప్రదంగా చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీర్వాదం పొందిన ఈ కార్యక్రమంను పాలపరెడ్డి శ్రీదేవి ప్రసాద్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు.

## లోతట్టు ప్రాంతాలలో ఉన్న గిరిజనులను ప్రభుత్వం ఆదుకోవాలి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వివిధ మండలాలు గ్రామాలలో లోతట్టు ప్రాంతలులో గిరిజనులు, ప్రజల కుటుంబాలను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేయాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి జనమాల గురవయ్య ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాలు వలన కూలి పనులు లేక ఇళ్లకే పరిమితం అయిపోయిన యానాదులు, భవన నిర్మాణ కార్మికులలను ఆదుకోవాలని కోరారు. వర్షం వలన నీటలో మునిగిన ఇల్లులు, మరోపక్క ఉరుస్తున్న ఇళ్లల్లో నానా అవస్థలు ఎదుర్కొంటున్న యానాదులను ప్రభుత్వ అధికారులలో తొట్టు ప్రాంతాలను పరిశీలించి వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వ అధికారులు కోరారు. ఏర్పేడు మండలం బండారుపల్లి గిరిజన కాలనీ, శ్రీకాళహస్తి మండలం ముళ్ళపూడి గిరిజన కాలనీ, తొట్టంబేడు మండలం రౌతు సూరమాల తదితర గ్రామాలలో ఈ వర్షం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని ఆదుకోవాలని ప్రభుత్ అధికారులను కోరారు.



# మహిళలకు చీరలు,స్వీట్లు పంపిణీ

**- నక్కల కాలనీని దత్తత తీసుకున్న డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల ..**




**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుపతి కలెక్టర్ ఆఫీస్ పక్కన ఉన్న నక్కల కాలనీలోని మహిళలకు మంగళవారం రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల చీరలు,స్వీట్ బాక్సు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత రమేష్ నాథ్ లింగుట్ల మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మానస పుత్రిక పి ఫోర్ పథకం అని పి ఫోర్ లో భాగంగా తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు సహకారంతో నేను నక్కల కాలనీని దత్తత తీసుకున్నానని తెలియజేశారు. ,దత్తత తీసుకున్న రోజు నుంచి నేటి వరకు కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా జరుగుతున్నాయని, ఈ కాలనీ లోని వృద్ధులు,చిన్నపిల్లలు,తదితర ప్రజలు ఎలాంటి అసౌక ర్యానికి, ఆందోళనకు గురి కాకుండా వారికి అత్యవసరాలు, నిత్యవసరాలు కల్పిస్తూ వారి జీవన విధానం లో మార్పులు తీసుకురావ డానికి అధికారుల సహకారంతో అహర్నిశలు శ్రమిస్తున్నామని, అందులో భాగంగానే పాఠశాలకు నా సొంత ఖర్చులతో పెయింటింగ్ చేయించి గోడలపై సూక్తులు, మంచిరాతలు,బొమ్మలు గీయించానని సమాజంలో అందరితో సమానంగా నక్కల కాలనీ వాసులు ఎదిగి ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అలా ఎదగడానికి వారికి అన్ని రకాలుగా సహాయమందిస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో భాగంగా నక్కల కాలనీలో నివసిస్తున్న సుమారు 200 మంది మహిళలకు చీరలు,స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమానికి అతిథులుగా తిరుపతి రూరల్ ఎంపీడీవో దయాసాగర్, శానిటరీ ఇన్స్పెక్టర్ సాయి, జిల్లా విద్యాశాఖ నుంచి డాక్టర్ సుధాకర్ నాయుడు, ధనుంజయ నాయుడు, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ మర్ మొర్రిమేకల దేవరాజులు, నక్కల కాలనీ ప్రజల నాయకులు రాజ్ కుమార్, శంకర్, సుమన్,కృష్ణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు అరుణ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# మలబార్‌లో వెండి ఆభరణాలు ప్రదర్శన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** బాలాజీ కాలనీలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూంలో మహిళలకు ప్రత్యేకతను ప్రతిబింబించేలా ఏర్పాటుచేసిన వెండి ఆభర ణాలు వస్తువులు ప్రదర్శన మంగళవారం కస్టమర్ల చే ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం




హెడ్ రేజీష్ మాట్లాడుతూ వెండి ఆభరణాలు, వెండి వస్తువులు విస్తృత శ్రేణిలో ప్రదర్శిస్తున్నామని తెలిపారు. ప్రదర్శనలో భాగంగా వెండి సామాగ్రి పట్టీలపై 25% వరకు తగ్గింపు ఉంటుందని, వెండి ఆభరణాల ఎమ్మార్పీ విలువపై 10 శాతం వరకు తగ్గింపు తో అందిస్తున్నామని తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్లు ప్రదర్శనలు అక్టోబర్ 26 వరకు తిరుపతి షోరూంలో అందుబాటులో ఉంచామన్నారు. వినియోగదారులు కొనుగోలు చేసిన ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ సదుపాయం అందిస్తున్నామని తెలిపారు. పాత బంగారు ఆభరణాలను విక్రయించే వాటికి 100 శాతం విలువ బంగారం మార్పిడిపై ఎటువంటి తగ్గింపు లేకుండా అందిస్తున్నామన్నారు. వజ్రాల మార్పిడిపై 100 శాతం విలువ, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్‌మార్క్‌తో ధృవీకరించిన స్వచ్ఛమైన హెచ్‌యూఐడి బంగారం, ఐజీఐ, జీఐఏ ధృవీకరించిన వజ్రాభరణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# యువతరంగ్‌లో ఎమరాల్డ్స్ ప్రతిభతో విజయాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వియూ స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చర్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాల యువత రంగ్ లో ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో విజయా ల సాధించారు. మూడు రోజులు పాటు జరిగిన క్విజ్, జానపదం, కొరియోగ్రఫీ, స్పాట్ పెయింటింగ్, ఉపన్యాస, సృజనాత్మక, సాంస్కృతిక విభాగాల పోటీలలో తమ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ మునిరత్నం తెలిపారు. ఈ మేరకు మంగళవారం అద్భుత విజయాలతో విజేత లుగా నిలిచిన విద్యార్థులు అధ్యాపక బృందం, విద్యార్థులకు ఎమరాల్డ్స్ డైరెక్టర్లు డాక్టర్ గిరిధర్, సిఏ విశ్వనాథ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. తమ కళాశాలలో నాణ్యమైన విద్యా ప్రమాణాలే విద్యార్థులు సాధించిన అద్భుతమైన ఫలితాలకు నిదర్శనమన్నారు. ఇందులో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, జానకిరామ్, నాదముని, ప్రిన్సిపాల్ జాఫర్ వల్లి పాల్గొన్నారు.



# వేణుగోపాల స్వామి ఆలయంలో దీపావళి ఆస్థానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో సోమవారం దీపావళి పండుగ పురస్కరించుకుని ఆలయంలో సుప్రభాత సేవతో మేల్కొల్పి ఉదయం ఆలయంలో స్వామి అమ్మ వాళ్లకు స్నప న తిరుమంజనుం పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు నారికేల జలం కూడిన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం ఆలయ వద్ద దీపావళి ఆస్థానం వేద పండితులు మంత్రోచ్ఛారణమా అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను తిరుచి వాహనపై సర్వాంగ సుందరంగా అలంకరించి వేద పండితులు మంత్రోచార నడుమ స్వామి వారు మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

### – మాజీ ఎమ్మెల్యే బియ్యపు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో అన్ని వర్గాలు ప్రజలు భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో, రాబోయే రెండు రోజులలో మన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, వారి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కాళహస్తి నియోజకవర్గం వివిధ మండలాలు అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి, ప్రజలు భద్రత కోసం ముందస్తు రక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు.

## రాజీవ్ నగర్ లో ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ కాలనీలో నిన్నటి రోజున పడిన అకాల వర్షానికి పిడుగులు పడి ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడం జరిగింది. రాజీవ్ నగర్ పలు వీధులకు విద్యుత్ సరఫరా ఆగిపోయింది. ఈ సందర్భంగా మైనారిటీ పట్టణ అధ్యక్షులు షేక్ కరీం మిర్జా, ఆరిఫ్ లు స్పందించి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డికి సమస్యను తెలియజేయగా పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ పిఏ ప్రవీణ్, విద్యుత్ అధికారులతో మాట్లాడి తక్షణమే ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు విద్యుత్ అధికారులు రాజీవ్ నగర్ కాలనీలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** సోమవారం స్థానిక రుయా హాస్పిటల్ ప్రాంగణం నందు లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస అధ్వర్యంలో దీపావళి సందర్భంగా రుయా హాస్పిటల్‌కు వచ్చు రోగులకు, అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ చైర్పర్సన్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ విచ్చేసి, ఆయన చేతులు మీదుగా సుమారు 500 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ..అన్ని దానల్లోకెల్లా గొప్పదానం..అన్నదానం అని,దీపావళి పండుగ రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీశ్రీనివాసా అధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు బెల్లంకొండ సురేష్,శాంతి నాడార్,శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.



## సూళ్లూరుపేటలో జోరు వర్షం..అప్రమత్తమైన తహసిల్దార్, కమిషనర్



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సూళ్లూరుపేట పురపాలక సంఘం లోని సాయినగర్, మహదేవయ్య నగర్ , కోళ్ళ మిట్ట , సూళ్లూరు, వట్ర పాళెం, తదితర ప్రాంతాల్లో రోడ్లు జలమయం కావడంతో రాక పోకలకు అంతరాయం ఏర్పడింది, అంతే కాకుండా మం డల పరిసర ప్రాంతాల్లోని నాదండ్ల వారి కండ్రిగ సమీపంలో నె ర్రి కాలువ పొంగి పొర్లు పారడంతో అక్కడ ప్రజలకు కూడ అంతరాయం ఏర్పడింది. అదే విధంగా మంగళం పాడు సమీపంలో ఉన్న దొండ కాలువ బ్రిడ్జి పైకి నీళ్ళు రావడంతో వాహన రాక పోకలు నిలిచి పోయాయి. విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట తహసిల్దార్ పెల్లూరు గాపినాధరెడ్డి, సూళ్లూరుపేట కమిషన్ ర్ కె చిన్నయ్య, తమ సిబ్బందిని అప్రమత్తం చేశారు. వారికి కావలసిన సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సూళ్లూరుపేట పట్టణానికి పొంచి ఉన్న ముప్ప తప్పదని పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## కళాజాత బృందంచే డాక్రా మహిళలకు, రైతులకు అవగాహన

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు లోని జిల్లా సహకార బ్యాంక్ వారి ఆధ్వర్యంలో మల్లాం సహకార సంఘం రెడ్డిపాలెం గ్రామం లో మంగళవారం కళాజాత బృందం నాటకం డ్వాక్రా మహిళలకు, రైతులకు సామాజిక భద్రత పథకాలపై మ్యాజిక్, పాటల, మాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించడం జరిగినది. కె ఆర్ బి రూరల్ కళా జాతా బృందం ఆధ్వర్యంలో నాటక బృందం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి సామాజిక భద్రతా పథకాల గూర్చి ఏటీఎం కార్డు గురించి వివరించడం జరిగినది, అదేవిధంగా సైబర్ క్రైమ్స్ పై గ్రామ ప్రజలందరికీ అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో వాకాడు సహకార బ్యాంకు మేనేజర్ హరి, బ్యాంకు సిబ్బంది, కె ఆర్ బి రూరల్ మీడియా కళాజాత బృందం కొండపల్లి శివకుమార్, కే ప్రశాంత్ కుమార్, కే సునీల్ కుమార్, వై బ్రహ్మయ్య, వెంకటేష్, వీరేంద్ర, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నియోజకవర్గం ప్రజలు భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

### - ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం వివిధ మండలాలలో అల్పపీడన పభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి అని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తిరుపతి జిల్లాలో భారీ వర్షం కురుస్తుంది. భారీ వర్షాలపై శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో పంటలు కోతలు చేయరాదని, కల్లాలలో ఉన్న పంటలు కాపాడుకోవడానికి టార్పాలిన్ పట్టాలతో సిద్ధంగా ఉండాలన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ వార్డు, సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. భారీ వర్షాలు కారణంగా చెరువులు, నీటి కుంటలకు గండ్లు పడే అవకాశం ఉన్నందున అటువంటి అవకాశం ఉన్న ప్రాంతాలను ప్రజలు, అధికారులు గుర్తించి ముందుగానే ప్రమాదం జరగకుండా సస్యరక్షణ చర్యలను చేపట్టాలని పిలుపునిచ్చారు. అధికారులు, కూటమి నాయకులు ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.

## దేవుడు మాన్యం భూముల కౌలు వేలంలో రూ. 14.45 లక్షల ఆదాయం

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడులోని నాగేశ్వర స్వామి ఆలయంలో దేవస్థానంలో ఆలయ అధికారులు పర్యవేక్షణలో మంగళవారం విజయవంతంగా మాన్యం భూములు వేలం పాట లు నిర్వహించడం జరిగిందని ఎండోమెంట్ ఈవో రవి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా



ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అలగనాథ స్వామి, నాగేశ్వర స్వామి, కోదండ రామ స్వామి ఆలయాలకు సంబంధించి దేవుడు మాన్యం భూములు సుమారు 82 ఎకరాలు కు మండలంలోని వివిధ గ్రామాల నుండి 108 మంది వేలం పాటలో పదివేల రూపాయలు డిపాజిట్ చేసి, 56 మంది వేలం పాటలో పాల్గొన్నారు. దేవుడు మాన్యం భూములు 39 మంది పాడుకొని సుమారు 14 లక్షల 45 వేల రూపాయలు దేవాలయమునకు వచ్చిందన్నారు. ఇదే దేవుడు మాన్యం భూముల్లో గత సంవత్సరం ఐదు లక్షల, 29వేల, 900 రూపాయలు మాత్రమే, వచ్చిందని, ఇప్పుడు జరిగిన దేవుడు మాన్యం భూములు వేలం పాటలో సుమారు 14,45,000 /- రూపాయలు ఎక్కువ మొత్తంలో దేవస్థానాలకు వచ్చిందని ఎండోమెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రవి కృష్ణ తెలిపారు. ఎస్సై నాగబాబు పర్యవేక్షణలో కోట, చిట్టమూరు ఎస్సైలు పవన్ కుమార్, చిన్న బలరామయ్య, సిబ్బంది ఎలాంటి సంఘటన జరగకుండా చూశారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భారీ వర్షాలు

### - లోతట్టు ప్రాంతాలు జలమయం



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి నియోజక వర్గంలో గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం జరిగింది. వాగులు, వంకలు, చెరువులు, గుంటలు, కలుజులు పొంగి పొర్లుతున్నాయి. జాతీయ రహదారులు సర్వీస్ రోడ్లు వాహనదారులను ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. శ్రీకాళహస్తి ముచ్చి వోలు, శ్రీకాళహస్తి కాసరం, శ్రీకాళహస్తి పిచ్చాటూరు, శ్రీకాళహస్తి కారాకొల్లు, శ్రీకాళహస్తి కాళంగి , శ్రీకాళహస్తి పాప నాయుడుపేట, శ్రీకాళహస్తి రైతు సురమాల రోడ్లు వాహనదారులకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. ప్రభుత్వ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి రోడ్లు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు, శ్రీకాళహస్తి పట్టణం పూసల వీధి, దక్షిణ కైలాసనగర్, చెంచులక్ష్మి యానాది కాలనీ, ఎం ఎం వాడ, వియ్యంపల్లి, రాజీవ్ నగర్, అగ్రహారం, శ్రీరామ నగర్ కాలనీ, బృందమ్మ కాలనీ, విశాలాక్షి నగర్ ఎన్టీఆర్ నగర్, కూరగాయల మార్కెట్ వీధి, గాండ్ల వీధి తదితర మురికివాడలు ప్రజలు భారీ వర్షాలకు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి వర్షపు నీరు మళ్లించాలని ప్రజలు కోరుతున్నారు.



## తుమ్మలగుంటలో అట్టహాసంగా నరకాసుర వధ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రకరకాల టపాకాయల మోతలు.. రంగు రంగుల వెలుగులతో కళ్లు మిరమిట్లు గొలిపేలా కాంతులు.. దిక్కులు పిక్కట్టిల్లేలా టాపాసుల శబ్ధాలు.. భక్తుల కోలాహలం మద్యన కళ్లెదుటే నరకాసురుడి దహనం.. ఇళ్ల ముంగిట దీపపు కాంతులతో తుమ్మల గుంటలో నరక చతుర్ధశి వేడుకలు సోమవారం అత్యంత వేడుకగా జరిగాయి. చంద్రగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రతి ఏటా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద నరక చతుర్ధశి రోజున నరకాసురవధ నిర్వహించడం ఆనవాయితీ. ఈ వేడుకల్లో 52 రకాలతో కూడిన 2 లక్షల టపాకాయలను ఉపయోగించి నరకాసురుని ప్రతిమను ఆకట్టుకునేలా తయారు చేశారు. 20 అడుగుల ఎత్తు, 5 అడుగుల వెడల్పుతో టపాకాయలతో నరకాసురుడి ప్రతిమను రూపొందించారు. పూజలు చేసిన తరువాత చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నరకాసురుని ప్రతిమ దహనానికై దీపంతో ముట్టించారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, వైఎస్ఆర్‌సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, చెవిరెడ్డి రఘునాథరెడ్డి, తిరుపతి రూరల్ ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, తుమ్మలగుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జయచంద్రా రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేతలు తులసీరెడ్డి, గణపతిరెడ్డి, బుజ్జిబాబు లతో పాటు పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు.





# భారీ వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తితిదే అదనపు ఈఓ సమీక్ష

**భక్తులకు సౌకర్యవంతమైన ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు**

**భక్తుల భద్రతే పరమావధిగా బుతువులవారీ ఏర్పాటు**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో భక్తుల భద్రతే పరమావధిగా బుతువులవారీ తీసుకురావాలని అధికారులకు తితిదే అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి, ఇతర తితిదే అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. డిజాస్టర్ రెస్పాన్సివ్ టీమ్‌ను కమాండ్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేసి చీఫ్ ఇంజనీర్ నేతృత్వంలో విపత్తు స్పందన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అందులో భాగంగా పురాతన గోపురాలు, కట్టడాల ధృఢత్వం, సంరక్షించే చర్యలలో భాగంగా ఒక సంస్థాగత విభాగం ఉంటే సబబుగా ఉంటుందని అభిప్రాయం వెలిబుచ్చారు. భారీ వర్షాలకు భక్తులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. వర్షం సమయంలో భక్తులకు వేడివేడిగా అన్న ప్రసాదాలు అందించేందుకు సమయపాలనా చర్యలు చేపట్టాలన్నారు. భారీ వర్షాల సమయంలో క్యూలైన్లు బయటకు రాకుండా ఉన్న మౌలిక సదుపాయాలు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. భారీ వర్షాలకు కొండ చరియలు, చెట్లు విరిగిపడితే ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు జేసీబీ వాహనాల ద్వారా తొలగించాలని అటవీశాఖ, రవాణా విభాగం వారికి ఆదేశాలు జారీచేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా తితిదేలోని అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని సమస్యలు ఎదురైనప్పుడు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రికల్, ఐటీ విభాగాలు సమన్వయంతో భక్తులకు నిర్దేశించిన ఆన్‌లైన్‌సేవలో ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూడాలని, విద్యుత్తు సరఫరా ప్రదేశాలు, జంక్షన్లదగ్గర సరైన కంచె, సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలన్నారు. ఇటు వంటి విపత్తు సమయాలలో వాట్సాప్ సేవలను శాఖల పరంగా విస్తృతంగా వినియోగించుకోవాలన్నారు. దిగువ ఘాట్‌రోడ్డులో అక్కగార్ల గుడి, మాల్వాడిగుండం పక్కన వర్షాకాల జలపాతాల వద్ద భక్తులు గుమికూడి సెల్ఫీలు తీసుకోకుండా భద్రతా సిబ్బందిని నియమించాలన్నారు. ఒక పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరాయంగా రెండు ఘాట్ రోడ్లలో నడిపి అవసరమైన సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చేరవేయాల్సిందిగా సూచించారు. వర్షాకాలంలో భక్తులు జారీ పడకుండా ఆలయం, మాడ వీధుల్లో నారతో తయారు చేసిన పట్టలు (కాయర్ మేట్లు)ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నీరునిల్వ ఉండే ప్రాంతాల్లో యంత్రాల ద్వారా ఎప్పటికప్పుడు నీటిని తొలగించడంతో పాటు, ఆలయం, ఆలయ పరిసరాల్లో నీటిని బయటకు పంపే ఏర్పాటు చేయాలన్నారు. భూగర్భ మురుగు నీటిలో చెత్త చేరకుండా ఎప్పటికప్పుడు నిర్మూలించి సజావుగా నీరు పోయే విధంగా చూసుకోవాలని సూచించారు. వర్షాల సమయంలో విధులు నిర్వహించే ఉద్యోగులు, కార్మికులకు రెయిన్ కోట్లు ఇవ్వాలని ఆదేశించారు. శ్రీవారి ఆలయం, లడ్డూ కౌంటర్, మాడ వీధుల్లో రంగ వల్లులు, కూల్ పెయింట్ వేసిన ప్రాంతాల్లో జారి పడే ప్రమాదం ఉన్నందున, వాటిని గరుకుగా చేసి భక్తులు జారకుండా ఉండేదుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా వర్షం పడే సమయం చెట్లు విరిగిపడే ప్రమాదం ఉండటంతో భక్తులు చెట్లు కింద ఉండకూడదని సూచించారు. వైద్య విభాగానికి ప్రత్యేకమైన సూచనలు చేశారు.



# ఘనంగా కేదార గౌరీ వ్రతం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయంలో మంగళ వారం కేదార గౌరీవ్రతం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న బ్రహ్మగుడిలో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. కేదార గౌరీదేవి, కలశ ప్రతిష్ట చేసి గణపతి పూజ, కేదారి గౌరీదేవి వ్రత పూజను ఆలయ ప్రధాన అర్చకులు కరుణా గురు కుల్, పురోహితుడు అర్ధగిరి కేదారి గౌరీ పూజా కార్యక్రమాల ను వైభవంగా నిర్వహించారు. మహిళా భక్తులు కేదారిదేవి గౌరీ వ్రతంలో భక్తిశ్రద్ధలతో పాల్గొని నోములు నోచారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహ ణాధికారి టి.బాపిరెడ్డి దంపతులు, డిప్యూటీ ఈఓ ఎన్.ఆర్.కృష్ణారెడ్డి దంపతులు, దేవస్థానం ప్రధానఅర్చకులు సంబంధం గురుకుల్, ఏఈఓ లోకేష్, సూపరింటెండెంట్ నాగభూషణం, ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.





# కపిలేశ్వరాలయంలో కార్తీకమాస విశేష పూజ, హెూమ మహెూత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని లోకకల్యాణం కోసం తిరుపతిలోని శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో అక్టోబరు 22 నుంచి నవంబరు 20వ తేదీ వరకు నెల రోజుల పాటు విశేషపూజ హెూమ మహెూత్సవాలు జరుగనున్నాయి. అక్టోబరు 22న హెూమ మహెూత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ జరుగనుంది. అక్టోబరు 22 నుంచి 23వ తేదీ వరకు మొదటగా శ్రీగణపతిస్వామివారి హెూమం, అక్టోబరు 24 నుండి 26వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్య స్వామివారి హెూమం, అక్టోబరు 27న శ్రీదక్షిణామూర్తి స్వామివారి హెూమం, అక్టోబరు 28న నవగ్రహహెూమం జరుగనున్నాయి. అదేవిధంగా అక్టోబరు 29న శ్రీకాలభైరవ స్వామివారి హెూమం, అక్టోబరు 30 నుంచి నవంబరు 7వరకు కామాక్షి అమ్మవారిహెూమం (చండీ హెూమం), నవంబరు 8 నుంచి 18వ తేదీ వరకు కపిలేశ్వర స్వామివారి హెూమం(రుద్రహెూమం), నవంబరు 19న ధర్మశాస్త్ర హెూమం, నవంబరు 20న శ్రీచండికేశ్వరస్వామివారి హెూమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు. గృహస్తులు (ఇద్దరు) రూ.500 చెల్లించి ఒక రోజు హెూమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ హెూమాల్లో పాల్గొనే గృహస్తులు కచ్చితంగా సంప్రదాయ వస్త్రధారణలో రావాల్సి ఉంటుంది. ఈ హెూమాల్లో భాగంగా అక్టోబరు 27న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారి కల్యాణం, నవంబరు 18న మాస శివరాత్రి నాడు శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం జరుగనున్నాయి. గృహస్తులు (ఇద్దరు) రూ.500 చెల్లించి ఒక్కో కల్యాణంలో పాల్గొనవచ్చు.

### హెూమ మహెూత్సవాలకు విశేష ఆదరణ

శ్రీ కపిలేశ్వరాలయంలో టీటీడీ నిర్వహిస్తున్న హెూమ మహెూత్సవాలకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. 2012వ సంవత్సరంలో ఈ హెూమాలను టీటీడీ ప్రారంభించింది. ఈ హెూమాల్లో పాల్గొంటున్న భక్తుల సంఖ్య ప్రతి ఏడాదీ పెరుగుతోంది. ఈ హెూమాలను సొంతంగా చేయించుకోవాలంటే ఖర్చుతో కూడుకున్న పనికావడంతో భక్తుల సౌకర్యార్థం సామూహికంగా ఈ హెూమాలను టీటీడీ నిర్వహిస్తోంది.

# భారీవర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: అంజూరు చక్రధర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో బంగాళా ఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాబోయే రెండు రోజులలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు లోతట్టు ప్రాంతాలు నుండి సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలి. వాగులు, నదులు దాటే ప్రయత్నం చేయవద్దని, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ విజ్ఞప్తి చేశారు. స్వర్ణముఖి నది పరివాహ ప్రాంతాలలో అధికారులు ప్రజలు భద్రత కోసం ముందస్తు చర్యలు తీసుకొని రక్షణ ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.



# కిటకిటలాడిన ఆలయాలు

**భక్తిశ్రద్ధలతో నోములు , వ్రతాలు చేసుకున్న మహిళలు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** దీపావళి పండుగ సందర్భంగా చంద్రగిరి పట్టణంలోని పలు ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాల్లో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో నోములు, వ్రతాలు చేసుకున్నారు. దీపావళి పండుగ సందర్భంగా తిరుపతి జిల్లాలో కేదారేశ్వర వ్రతం చేయడం ఆనవాయితీ. అందులో భాగంగా చంద్రగిరి పట్టణంలోని శ్రీ శ్యామలంబ మల్లికార్జున స్వామి ఆలయంలో, చంద్రగిరి గ్రామ దేవత మూలస్థాన ఎల్లమ్మ, శిరిడి సాయిబాబా ఆలయంలో, అలాగే కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో, మండలంలోని తొండవాడ గ్రామంలో వెలసిన అగస్త్యేశ్వర స్వామి ఆలయములో, పలు గ్రామాల్లో ఉన్న అమ్మవారి, స్వామివారి ఆలయాల్లో ఈ వ్రతాన్ని మహిళలు భక్తి శ్రద్ధతో నిర్వహించారు. దీపావళి సమయంలో ప్రజలు జరుపుకునే అత్యంత ముఖ్యమైన వ్రతం కేదారేశ్వర వ్రతం. కొందరు దీపావళి రోజు జరుపుకుంటే మరికొందరు కార్తీక మాసంలో పౌర్ణమి రోజున చేసుకుంటారు. భార్యాభర్తలు కలిసి ఈ వ్రతం ఆచరించడం వల్ల వారి మధ్య ప్రేమానురాగాలు పెరుగుతాయని, జీవితాంతం కలిసే ఉంటారని పండితులు చెబుతున్నారు. ఆది దంపతులుగా భావించే పార్వతీ పరమేశ్వరులను పూజిస్తూ ఈ వ్రతం ఆచరిస్తారు. ఈ నోము నోచుకోవడం వల్ల అష్టైశ్వర్యాలు కలుగుతాయని అన్న వస్త్రాలకు లోటు అనేది ఉండదని అంటారు. ఈ వ్రతం ఆచరించడం వల్ల పార్వతీ దేవి పరమేశ్వరుడి శరీరంలో అర్ధభాగం అయ్యిందని పురాణాలు చెబుతున్నాయి. వ్రతం ఆచరించిన వాళ్ళు రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం వేళ నక్షత్ర దర్శనం చేసుకున్న తర్వాత ఉపవాసం విరమిస్తారు. అయితే దీపావళి సందర్భంగా అమావాస్య సోమవారం మధ్యాహ్నం ప్రారంభం కావడంతో వ్రతం చేసేవారు కొంతమంది సోమవారం సాయంత్రం చేయడంతో మరి కొంతమంది భక్తి శ్రద్ధలతో మంగళవారం ఉదయం పలు ఆలయాల్లో చేశారు. దీంతో ఆలయాలు రద్దీ నెలకొన్నాయి విశేషంగా పూజలు నిర్వహించారు.





## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు

సూళ్లూరుపేట నియోజకవర్గం :
1.నాయుడుపేట

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116


# తడ ఎస్సైపై వచ్చిన ఆరోపణలను తోచిపుచ్చిన సూళ్లూరుపేట సీఐ

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పూడి గ్రామానికి చెందిన ఓబులాపురం పరమశివం రెడ్డిపై తప్పుడు కేసులు పెడుతున్నారనే ఆరోపణలు అసత్యమని సూళ్లూరుపేట సీఐ ఎం మురళీకృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం తడ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో సిఐ మురళీకృష్ణ మాట్లాడుతూ ఓబులాపురం పరమశివం రెడ్డి పై 2017 నుంచి ఇప్పటివరకు తడ పోలీస్ స్టేషన్లో 7 కేసులకు పైగా క్రిమినల్ కేసులో నమోదు అయ్యాయని తెలిపారు. వీటిలో కొట్లాట, ఫోర్జరీ, ప్రభుత్వ అధికారులను తన కుటుంబ సభ్యులతో కలిసి బెదిరించి భయభ్రాంతులకు గురి చేయడం, ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి వాటికి నకిలీ పత్రాలను సృష్టించడం, ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించడం, మహిళలను కొట్టడం, బెదిరించడం వంటి పలు నేరాలలో ఓబులాపురం పరంశివం రెడ్డి పై కేసులు నమోదయి ఉన్నాయని వీటిలో నిష్పాక్షపాతముగా దర్యాప్తు పూర్తి చేసి దర్యాప్తు పూర్తయిన కేసులలో కోర్టు నందు చార్జి సీటు వేయడం జరిగిందని అదే విధంగా ఓబులాపురం పరమశివం రెడ్డి పై తడ మండలంలోని పూడి గ్రామంలో అతని పై తరచుగా ఫిర్యాదులు వస్తుండడంతో తిరిగి కొత్త నేరాలకు పాల్పడ కుండా ఉండేందుకు అతన్ని బైండోవర్ చేసేందుకు గెలవడం వాస్తవమని తరచుగా నేరాలలో పాల్గొనే వారందరినీ ఇలా బైండో వర్ చేయడం జరుగుతుందని మీడియా ముఖంగా వెల్లడించారు. ఓబులాపురం పరమశివం రెడ్డి పై తడ మండలం పూడి గ్రామం నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని సదరు కేసులలో లభించిన సాక్షాదారాలను బట్టి ఆ కేసులలో దర్యాప్తు చేయడం జరిగిందని దర్యాప్తు పూర్తయిన కేసులలో అప్పటి అధికారులు ఛార్జ్ షీట్లను కోర్టులలో సమర్పించడం జరిగిందని ఈ సందర్భంగా తడ ఎస్సై కే కొండప్ప నాయుడు పై చేసిన ఆరోపణలు అన్ని నిరాధారం అని తోచిపుచ్చారు. పోలీసులు ప్రభుత్వ నిబంధనల మేరకు చట్ట ప్రకారం పని చేస్తున్నారని సీఐ మురళీకృష్ణ అన్నారు.



# దక్షిణ కోస్తా, ఆంధ్రప్రదేశ్‌కు, భారీవర్ష హెచ్చరిక

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజవర్గం, బంగారు పాల్యం మండలం, శ్రీలంకకు దగ్గరగా ఉన్న అల్పపీడనం కారణంగా ఈ రోజు మరియు రేపు ఉదయం కూడా తిరుపతి మరియు నెల్లూరు జిల్లాలలోని అనేక ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయి, ఈ రెండు నగరాలకు ఖచ్చితంగా మంచి వర్షం పడుతుంది. మధ్యాహ్నం అయ్యేసరికి, రాయలసీమ జిల్లాలు ముఖ్యంగా అనంతపురం – సత్యసాయి – అన్నమయ్య – వైఎస్ఆర్ కడప – చిత్తూరు జిల్లాలలో కూడా ఉరుములతో కూడిన జల్లులు మరియు వర్షాలు మొదలవుతాయి. రేపు ఉదయం, కోస్తా ప్రకాశం జిల్లా, బాపట్ల, కృష్ణా జిల్లా తీర ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా. ఈ రోజు విశాఖపట్నం నగరంలో కూడా రాత్రిపూట లేదా ఉదయం స్వల్పకాలికంగా ఒక మోస్తరు వర్షం పడే అవకాశం ఉంది. మచిలీపట్నం – శ్రీకాకుళం మొత్తం ప్రాంతంలో కూడా కొంత వర్షం పడుతుంది. కోస్తా ఆంధ్రప్రదేశ్ జిల్లాలైన ఎన్టీఆర్ (విజయవాడతో సహా, తూర్పు – పశ్చిమ గోదావరి, ఏలూరు, అనకాపల్లి, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు మరియు విజయనగరం జిల్లాల్లో) ఉరుములతో కూడిన జల్లులు మరియు వర్షాలు పడనున్నాయి.




## నేడే వారపు సంత వద్ద ఉచిత వైద్య శిబిరం

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ రాజా కుమారస్వామి రాజా వారపు సంత వద్ద కీర్తిశేషులు మాజీ జడ్పిటిసి సభ్యులు ఆర్ శ్రీరాములు నాయుడు 8 వ వర్ధంతి సందర్భంగా అమర ఆస్పత్రి రేణిగుంట వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ లతా బాలాజీ ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎముకలు విభాగం, కీళ్ల విభాగం, కంటి వైద్య శిబిరం, జనరల్ చెకప్ ఉంటుందని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా రోగులకు ఉచిత వైద్య శిబిరంతో పాటు భోజన వసతి కల్పించడం జరుగుతుంది ఈ వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## పోలీసు అమర వీరులకు ఘన నివాళి!

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** పోలీసు అమరవీరులకు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఘన నివాళి లభించింది. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీసు సర్కిల్ కార్యాలయం వద్ద పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ ప్రసంగిస్తూ నిత్యం ప్రజల కోసం ఆరాటపడే పోలీసులు సమాజంలో అందరికీ ఆదర్శప్రాయులన్నారు. కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా సమాజంలో ప్రాణ మాన ధనానికి రక్షణ కల్పించడమే పరమావధిగా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం అసువులు బాసిన పోలీసు వీరుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగేశ్వరరావు, పి.ఎస్.ఐ మణికంతేశ్వర రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



## తెదేపా కార్యకర్తకు పరామర్శ

**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండలం తెదేపా యూనిట్ ఇంఛార్జి ఎస్.జయచంద్రన్ ను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్,,చిత్తూరు పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు సీఆర్ రాజన్, మంగళవారం పరామర్శించారు. అనారోగ్యంతో రాణిపేట సీఎంసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జయచంద్రన్ ను పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి కార్యకర్తను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే గురజాల తెలిపారు. ఎమ్మెల్యే గురజాల వెంట రాష్ట్ర తెదేపా అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు, మురళి, మాజీ సర్పంచ్ పయని, నవీన్ తదితరులు ఉన్నారు.



## కుట్టు మిషన్ల కోసం రూ.30 వేల వితరణ

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** రొంపిచెర్ల మండలంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థులకు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చేందుకు కుట్టుమిషన్ల కోసం రూ.30 వేల నగదును మండలంలోని మోటుమల్లెల గ్రామపంచాయతీ, వడ్డెవాండ్ల పల్లె కు చెందిన దేవులపల్లి వెంకటరమణారెడ్డి కుమార్తెలు డి.కావ్య, డి.దివ్య లు అందజేశారు. తాత అవ్వ లు దేవులపల్లి చంగల్ రెడ్డి, దేవులపల్లి రాజమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు కుట్టు మిషన్ల కోసం నగదు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో విద్యార్థులను రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మౌర్య కంటి ఆసుపత్రి నిర్వాహకులు దేవులపల్లి మౌర్య రెడ్డి, దేవులపల్లి వెంకటరెడ్డి, బర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి సుధాకర్ రెడ్డి, కేజీబీవీ పీఈటి షాహీరా తదితరులు పాల్గొన్నారు.



## కాలంగి నది వంతెనను పరిశీలించిన ఆర్డీవో

**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షముల కారణముగా దొరవారిసత్రం మండల పరిధిలోని తనీయాలి గ్రామ సమీపంలో కాలంగినది బ్రిడ్జిని మంగళవారం రెవెన్యూ డివిజన్ అధికారి,కిరణ్మయి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో అధికారిక తెలుపుతూ భారీ వర్షాలు తగేంతవరకు అందరూ అప్రమత్తంగా ఉండాలి గ్రామాలలో వర్షాల కారణంగా ఎలాంటి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలుపుతూ ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ అధికారులకు తెలియజేశారు,ఆర్డిఓ వెంట దొరవారిసత్రం మండల తహసిల్దార్,పి.శైలాకుమారి దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.



# ప్రజలు అప్రమత్తంగా ఉండండి..

## – తహసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మండల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేయడంతో సూచనల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఇంటికే పరిమితం కావాలని అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలన్నారు. వాగులు, వంకలు, చెరువులు వద్దకు ఎవరు వెళ్లరాదని కోరారు. ఇదివరకే వర్షానికి చెరువులు నిండి ఉన్నాయి లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సురక్షిత ప్రాంతంలోకి వెళ్ళాలని సూచించారు. రెవిన్యూ సిబ్బంది ప్రజలకు అందుబాటులోనే ఉంటారన్నారు. మండల తాసిల్దార్ బాబు రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.



# అధ్వానంగా డ్రైనేజీ కాలువలు.. స్పందించని అధికారులు

## బిజెపి యువమోర్చా కల్లూరు మల్లికార్జున్

**సత్యవేడు, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, వరదయ్యపాలెం మండలంలో మేజర్ పంచాయతీలో భాగమైన గోవర్ధపురం నందు చెక్ పోస్ట్ వద్ద సంతవేలూరు వెళ్లే మార్గంలో మోకాళ్ళ పై భాగం వరకు వర్షపు నీరు చేరి వెళ్లే ప్రయాణికులకు, స్థానికంగా నివసించే ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు తెలిపారు.ఇప్పటికైనా స్థానిక పంచాయతీ అధికారులు స్పందించి యుద్ధ పాతిపదికన డ్రైనేజీ కాలువ పూడిక తొలగించి ప్రయాణికులకు, స్థానికంగా నివసించే ఇండ్లలోనికి నీరు చేరకుండా చూడాలని బిజెపి యువ మోర్చా కల్లూరి మల్లికార్జున్ మరియు గ్రామస్తులు కోరారు.



## స్విమ్స్ మెడికల్ ఆంకాలజీ విభాగంలో రొమ్ము క్యాన్సర్ అవగాహన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్విమ్స్ మెడికల్ ఆంకాలజీ విభాగంలో రొమ్ము క్యాన్సర్ పై అవగాహనా కార్యక్రమం బుధవారం ఉదయం జరిగింది. శ్రీ పద్మావతి హాస్పిటల్, మెడికల్ ఆంకాలజీ ఓ.పి.డి. ఏరియా (1వ) మొదటి అంతస్థు నందు నిర్వహించారు స్విమ్స్ మెడికల్ ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డా.రామ్ పాల్గొని పలు అంశాల పై చర్చించారు ముఖ్యఅతిథిగా స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ పాల్గొని రొమ్ము క్యాన్సర్ పై పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

## టిజెఆర్ మిల్క్ ఏజెంట్లకు స్వీట్లు పంపిణీ

**పులిచెర్ల, మేజర్‌న్యూస్:** టీజేఆర్ మిల్క్ ఏజెంట్లకు సంస్థ ప్రతినిధి జయచంద్రా రెడ్డి దీపావళి సందర్భంగా స్వీట్లను పంపిణీ చేశారు. పులిచెర్ల మండలం పోశంవారిపల్లి గ్రామపంచాయతీకి చెందిన జయచంద్రా రెడ్డి గత 15 సంవత్సరాలుగా టి.జె.ఆర్ మిల్క్ పేరుతో పాలు సరఫరా చేస్తున్నారు.



దీపావళి సందర్భంగా పాల ఉత్పత్తులు విక్రయించే ఏజెంట్లకు క్యాల్షియం, చినిగి గింజలు, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే 500 లీటర్ల పాలు డైరీ లకు పంపుతారు. ఆయన మాట్లాడుతూ మండలంలో పలు శుభకార్యాలకు, పలు గుడిలకు అన్నదాన కార్యక్రమాలకు ఉచితంగా పాలు, పెరుగు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా ముందు ఉంటానని అన్నారు. తాను ఉన్నానని భరోసా ఇచ్చి పంచాయతీ లో పార్టీలకు అతీతంగా ముందుండి పలు అభివృద్ధి చూసుకుంటున్నానన్నారు.



## మోహన్ రెడ్డికి పరామర్శ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని సి.రామాపురంకు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.మోహన్ రెడ్డిని చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరామర్శించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇంటికి వెళ్లిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అక్కడి గ్రామస్తులతో సరదాగా మాట్లాడుతూ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చివరగా రామచంద్రాపురం జడ్పిటీసీ ఢిల్లీరాణి, భానుకుమార్ రెడ్డిల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే



**పలమనేరు మేజర్‌న్యూస్:** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి లండన్ పర్యటన ముగించుకొని బెంగళూరులోని యలహంక లో నివాసముంటున్న మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిని పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## లైసెన్స్ లేకుండా టపాకాయలు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని తుంబకుప్పం గ్రామ పంచాయతీ నందు గల ఎంపీపీ స్కూల్ నందు జీడి నెల్లూరు మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు దుర్వాసులు లైసెన్సు లేకుండా టపాకాయలు విక్రయిస్తుండాడని బంగారుపాళ్యం మండలం పోలీసులకు సమాచారం రావడం తో బంగారుపాళ్యం మండలం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ కత్తి శ్రీనివాసులు, ఎస్సై టీ.ప్రసాద్ ఆధ్వర్యంలో దుర్వాసులు ను అరెస్టు చేసి అతని దగ్గర నుండి అక్షరాల70.000 వేల రూపాయలు విలువగల టపాసులను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ కత్తి శ్రీనివాసులు తెలియజేశారు.



## రాకపోకలను నిషేదించిన ఎస్సై

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని కలవకూరు స్వర్ణముఖి కాజ్వే వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో వర్షాల కారణంగా అప్రమత్తమైన స్థానిక ఎస్సై కె.నాగరాజు పుల్లూరు కలవకూరు గ్రామాల మధ్య వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలను ఎస్సై కె.నాగరాజు నిషేదించారు. ఆయన మంగళవారం నాడు కలవకూరు స్వర్ణముఖి బ్రిడ్జి వద్ద ప్రవహిస్తున్న వరద నీటిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణం నష్టం గానీ, పశు నష్టం జరగలేదని తెలిపారు.నది ఉధృతంగా ప్రవహిస్తున్నలతో ప్రస్తుతానికి రెండు గ్రామాల రాకపోకలకు తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని తెలియచేసారు.ఎవరూ కూడ పుల్లూరు నుండి కలవకూరు వైపు కానీ,కలవకూరు నుండి పుల్లూరు వైపు కానీ వెళ్ళకుండా ఉండాలని సూచించారు.అయన వెంట గ్రామస్తులు ఉన్నారు.



# కరువు భత్యం జీఓను సవరించండి : ఎస్టీయూ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కరువు భత్యం జిఓను సవరించాలని ఎస్‌టియు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్‌టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్‌మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్ యాదవ్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్య సంఘాల సమావేశంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనకు భిన్నంగా కరువు భత్యానికి సంబంధించిన ఉత్తర్వులు విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సంయుక్తంగా డిమాండ్ చేశారు. అక్టోబర్ 7వ తేదీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు విజయవాడలో ధర్నా చౌక్ నందు జరిగిన పోరుబాట కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి, మంత్రుల కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలకు గాను ఒక డిఏను ఉద్యోగ పెన్షనర్లకు ఈ నెల 18 వ తేదీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను సమావేశపరిచి ప్రకటించారని తరువాత రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు 60, 61 విడుదల చేశారని అందులో ఉద్యోగులకు 2024 జనవరి నుండి 2025 సెప్టెంబర్ వరకు చెల్లించవలసిన డిఏ బకాయిలు పదవీ విరమణ సమయంలో చెల్లిస్తామని, పెన్షనర్లకు, 2027-28 ఆర్థిక సంవత్సరంలో 12విడతలుగా చెల్లిస్తామని తెలపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలుపుతున్నామన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించవలసిన 21 నెలల డిఏ బకాయిలను ఓపిఎస్ ఉద్యోగులకు పీఫ్ ఖాతాలలో, సిపిస్ ఉద్యోగులకు, పెన్షనర్లకు నగదుగా చెల్లిస్తామని ముఖ్యమంత్రి ఉద్యోగఉపాధ్యాయ సంఘాలతో జరిగిన సమావేశంలో ప్రకటించారని అందుకు భిన్నంగా ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు జారీ చేసిన జీవో 60, 61 ప్రకారం పదవీ విరమణ సమయంలో చెల్లిస్తామనడం విడ్డూరంగా ఉందని కావున వెంటనే జీవోలు సవరించి ఉద్యోగులకు డిఏ బకాయిలను వారి పీఎఫ్ ఖాతాలకు జమ చేసేలా సిపిఎస్ ఉద్యోగులకు పెన్షనర్లకు నగదు రూపంలో చెల్లించేలా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.





## కూలిన కోర్టు ప్రహరీ గోడ

**బాధితులకు బాసటగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**
**తెలుగుదేశం నేత కాసరం రమేష్**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణ పరిసర ప్రాంతాల్లో గత 3 రోజులుగా కురుస్తున్నా భారీ వర్షాలు నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణం కోర్టు వద్ద గల కర్మ క్రియలు మండపం పక్కన ఉన్నటువంటి చెంబేడు కాలవ వద్ద ఆనుకుని ఉన్న 30 అడుగులు కోర్టు ప్రహరీ గోడ కూలి పోవడం జరిగింది. అక్కడ నివసిస్తున్నటు వంటి రెండు ఇల్లు పూర్తిగా ధ్వంసం అవ్వడం జరిగింది, నిర్వాసితులకు భరోసా కల్పించే దిశగా స్థానిక శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి, వారి సతీమణి బొజ్జల రిషిత రెడ్డికి ఈ విషయాన్ని చేరవాణి ద్వారా సమాచారం ఇవ్వడం జరిగింది, వెంటనే వారు స్పందిస్తూ రెవెన్యూ అధికారులను, సచివాలయం సిబ్బందిని, మున్సిపల్ శాఖ సిబ్బందిని అప్రమత్తం చేసి వారికి తగిన సూచనలు ఇస్తూ వారికి కావాల్సి నటువంటి మౌలిక వసతులను కల్పించాలని, అదేవిధంగా కూలి పోయినటువంటి ఇళ్లకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఇల్లు కూలి పోయినటువంటి నిర్వాసితులకు దగ్గరలో ఉన్నటువంటి సచివాలయంలో మౌలిక వసతులు కల్పించి వారిని అక్కడికి పంపించి ఆదుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ బాలు ఢిల్లీ బాబు, మహేష్, కోరా రాకేష్, ఎంపీ శ్రీను, నవీన్, కిషోర్ పాల్గొనడం జరిగింది.



## మాజీ ఎమ్మెల్యేని కలిసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ పలమనేర్ లో వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్ , పూతలపట్టు నియోజవర్గం దివ్యాంగుల అధ్యక్షుడు చిరంజీవి, దివ్యాంగుల నాయకులు, మురళి, రమేష్, రామా నాయుడు, హరికృష్ణ, వీరుతో పాటు కొంతమంది నాయకులు కూటమి ప్రభుత్వంలో దివ్యాంగుల వారు ఎదుర్కొంటున్న సమస్యలపై పెన్షన్లు అక్రమ తొలగింపులు తదితర సమస్యలపై సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ తో చర్చించడం జరిగింది. మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్, దివ్యాంగుల విభాగం పూతలపట్టు నియోజకవర్గం అధ్యక్షుడు చిరంజీవి, దివ్యాంగ సంఘాల నాయకులు మురళి, రమేష్, రామానాయుడు, హరికృష్ణ తదితరులు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెన్షన్ల అక్రమ తొలగింపు తదితర సమస్యలపై చర్చించడం జరిగింది.



## వినాయకస్వామి సేవలో టీడీపీ నాయకులు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దీపావళి పండుగను పురస్కరించుకొని చిత్తూరు టీడీపీ నాయకులు టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, రాష్ట్ర బీసిసెల్ అధికార ప్రతినిధి వెంకటేష్‌యాదవ్, చిత్తూరు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు గోపాల్‌లు మంగళవారం కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలన అన్నిరంగాలలో ముందడుగుతో పయనిస్తోందని, అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన సాయశక్తులా కృషి చేస్తున్నారన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని కూడా ఒక్కొక్కటి అమలు చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో దీపావళి సందర్భంగా కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబనాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్, దేశ ప్రధాని నరేంద్ర మోడీల నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని, సంక్షేమ పథకాలను కూడా ముందు చూపుతో దృష్టి సారిస్తున్నారన్నారు. వీరికి కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆశీస్సులు ఎల్లా వేళలా ఉండాలని దర్శించుకున్నారు.

